# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 132 | పేజీలు : 08 | బుధవారం | 20-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## సెప్టెంబర్‌లో భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాక

- బ్రిక్స్ సదస్సుకు హాజరు
- భారత్‌లో రష్యా అధ్యక్షుడి పర్యటన ఖరారు
- సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరిగే బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీకి రానున్న పుతిన్
- ఈ ఏడాది బిక్స్ సదస్సుకు నేతృత్వం వహిస్తున్న భారత్

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో భారత్‌కు రానున్నారు. 2026-బ్రిక్స్ సదస్సు కోసం సెప్టెంబర్ 12-13 తేదీల్లో పుతిన్ ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ మేరకు రష్యా ప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ ఏడాది కాలంలో పుతిన్ భారత్‌కు రావడం ఇది రెండోసారి కావడం విశేషం. 2025 డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్?, రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాల బలోపేతంపై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు.అలాగే, బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకొవ్ తెలిపారు. కాగా, ఈసారి బ్రిక్స్






2

స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్

## చేసిందేమీ లేదు

- స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్న షర్మిల
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారన్న షర్మిల
- బటన్లు నొక్కినంత మాత్రాన మళ్లీ సీఎంలు కాలేరని ఎద్దేవా
- వైఎస్సార్ ఆశయాలను నాశనం చేశారని మండిపాటు

2



2

## మరో సిట్ ఏర్పాటు

- బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి
- ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు
- తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు





పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి : సీఎం ఆదేశాలు

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం
- పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ

## జరిగేలా చూస్తాం

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆ జిల్లా సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు రేవంత్‌రెడ్డి కీలక సూచనలు చేశారు.

**వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తాం**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి పూర్తి చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు. నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం భరోసా ఇచ్చారు.




ఎంప్లాయీ

## హెల్త్ కేర్ ట్రస్ట్

- ఉద్యోగులు,పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్
- మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు
- అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ
- కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి

తెలంగాణ ఆవిర్భావ వేడుకలపై

## ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాన వేడుకలు జరగనున్నాయి. ముందుగా గన్‌పార్క్‌లో అమరవీరులకు నివాళులు అర్పించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉన్నతాధికారులకు తెలంగాణ ప్రభుత్వ

## ముందే నక్సలిజాన్ని నిర్మూలించాం

- వారి త్యాగాల వల్లే మార్చి 31 కంటే ముందే నక్సలిజాన్ని నిర్మూలించాం : అమిత్ షా
- బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణమన్న అమిత్ షా
- అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమేనని వ్యాఖ్య

2





2

రాజీనామా చేయాలనడం

## సరికాదు

- బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి
- బండి సంజయ్‌ని పదవి నుంచి దించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని విమర్శ
- అది మంచి పద్ధతి కాదన్న మల్లు రవి
- కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీత

బెంగాల్‌లో

## బుల్డోజర్ల పర్వం

అర్ధరాత్రి అక్రమ నిర్మాణాలపై బీజేపీ సర్కార్ ఉక్కుపాదం

- హౌరా, సీల్దా స్టేషన్ల వద్ద బుల్డోజర్లతో వందలాది దుకాణాల తొలగింపు
- రాష్ట్రవ్యాప్తంగా బుల్డోజర్లు నడుపుతామని ప్రభుత్వ హెచ్చరిక
- నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారంటూ బాధితుల ఆవేదన
- కొన్ని ప్రాంతాల్లో కూల్చివేతలపై హైకోర్టు మధ్యంతర స్టే




2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ముఖ్యంగా కోల్‌కతా, దాని పరిసర మెట్రోపాలిటన్ ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలు, అనధికార హాకర్లను లక్ష్యంగా చేసుకుని భారీ ఎత్తున కూల్చివేతలు ప్రారంభించింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు హౌరా, సీల్దా రైల్వే స్టేషన్ల వద్ద

మార్కెటింగ్ మేనేజర్‌లా

## వ్యవహరిస్తా

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్లా వ్యవహరిస్తానన్న సీఎం చంద్రబాబు
- వేట నిషేధ సమయంలో 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీవీడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, తీర గ్రామాలకు మెటల్ రోడ్ల ప్రకటన

హైదరాబాద్ పల్స్,అమరావతి

"చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన

2



# మరో సిట్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.బండి భగీరథ్‌కు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి ప్రతిఫలంగా జస్టిస్ మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు.న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.

# స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదు

మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ఆమె ధ్వజమెత్తారు. వైఎస్సార్ పేరు చెప్పుకుని 'ఒక్క ఛాన్స్' అంటూ సీఎం అయిన జగన్, ఐదేళ్ల పాలనలో కేవలం స్విచ్‌లు నొక్కడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం బటన్లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు కాలేరని, కనీసం ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని పరిస్థితి నాడు ఉందని మండిపడ్డారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.తండ్రి ఆశయాల పేరిట ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక ఆ ఆశయాలనే జగన్ నాశనం చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో ప్రజలపై భారాలు మోపిన వైసీపీ నేతలు, ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ సీఎం అయ్యాక కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తల ఊపుతూ, అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు.

# రాజీనామా చేయాలనడం సరికాదు

మొదటి పేజీ తరువాయి

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు.బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

# సెప్టెంబర్‌లో భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాక

మొదటి పేజీ తరువాయి

సదస్సుకు భారత్ నేతృత్వం వహిస్తోంది. ఈ సంవత్సరం భారతదేశ బ్రిక్స్ సదస్సుకు సంబంధించి దేశవ్యాప్తంగా అనేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో పుతిన్ భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతేడాది బ్రిక్స్ సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో జరిగింది.ఇదిలా ఉండగా, ఇటీవలే రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారత్?లో పర్యటించారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం, ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మే 14న జరిగిన ఆ సమావేశంలో భారత్- రష్యా ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ పరిస్థితులు, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా పరిణామాలు వంటి కీలక విషయాల గురించి చర్చించారు.అనంతరం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సెర్గీ లావ్రోవ్? మాట్లాడారు. చర్చల సందర్భంగా ప్రధాని మోదీ కూడా ఈ ఏడాది చివర్లో రష్యాలో పర్యటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు, వ్యూహాత్మక భాగస్వామ్య విస్తరణపై రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. భారత్‌తో తమకు ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు మాస్కో కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. "బ్రిక్స్ సదస్సు కోసం మేం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించాం. ఈ ఏడాది రష్యా పర్యటన తన వంతు అని ప్రధాని మోదీ ధ్రువీకరించారు. అత్యున్నత స్థాయి సమావేశాల కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి" అని లావ్రోవ్ పేర్కొన్నారు.ఇక, భారత్ అధ్యక్షతన జరగనున్న 2026 బ్రిక్స్ సదస్సుకు 'బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైనబిలిటీ' అనే థీమ్‌ను నిర్ణయించారు. అంటే స్థిరత్వం, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం ప్రధాన లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. 2025లో బ్రెజిల్‌లోని రియో సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించిన 'మానవతా దృక్పథం, ప్రజాకేంద్రిత అభివృద్ధి' భావజాలాన్నే ఈ థీమ్ ప్రతిబింబిస్తోందని బ్రిక్స్ అధికారిక వెబ్‌సైట్ పేర్కొ

# బెంగాల్‌లో బుల్డోజర్ల పర్వం

మొదటి పేజీ తరువాయి

బుల్డోజర్లతో వందల దుకాణాలను తొలగించారు.ఈ చర్యలు కేవలం ఆరంభం మాత్రమేనని, రాష్ట్రవ్యాప్తంగా బుల్డోజర్లు నడుపుతామని బెంగాల్ మంత్రి దిలీప్ ఘోష్ హెచ్చరించారు. "కొత్త ప్రభుత్వం మొదటి రోజు నుంచే ఈ ప్రక్రియ ప్రారంభించింది. ప్రభుత్వ భూమిలో ఎలాంటి ఆక్రమణలను సహించబోం" అని ఆయన స్పష్టం చేశారు.

**హౌరా, సీల్దాలో భారీ ఆపరేషన్**

దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే హౌరా, సీల్దా రైల్వే స్టేషన్ల పరిసరాల్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ , ప్రభుత్వ రైల్వే పోలీస్, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. హౌరా స్టేషన్ వద్ద గంగా ఘాట్ నుంచి స్టేషన్ ప్రాంగణం వరకు సుమారు 150 తాత్కాలిక దుకాణాలు, 200 మంది హాకర్లను తొలగించారు. సీల్దా స్టేషన్‌లో ప్రయాణికుల రాకపోకలకు వీలుగా ప్లాట్‌ఫారమ్‌లపై ఉన్న దాదాపు 250 స్టాళ్లను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

**తోప్సియాలో కూల్చివేతలు.. హైకోర్టు స్టే**

కొన్ని రోజుల క్రితం కోల్‌కతాలోని తోప్సియా-తిల్జాలా ప్రాంతంలో అక్రమ లెదర్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగి ఇద్దరు మరణించడంతో, ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆదేశాల మేరకు అక్కడ కూడా కూల్చివేతలు చేపట్టారు. ఆ ప్రాంతంలో దాదాపు 70 శాతం నిర్మాణాలు అక్రమమైనవని అధికారులు గుర్తించారు. అయితే, సరైన నోటీసులు ఇవ్వకుండా తమను ఖాళీ చేయిస్తున్నారని కొందరు నివాసితులు కోర్టును ఆశ్రయించడంతో, కలకత్తా హైకోర్టు జూన్ 22 వరకు కూల్చివేతలపై మధ్యంతర స్టే విధించింది.

**బాధితుల ఆవేదన**

దశాబ్దాలుగా వ్యాపారం చేసుకుంటున్న తమ దుకాణాలను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "15 ఏళ్లుగా నడుపుతున్న జ్యూస్ షాపును రాత్రికి రాత్రి కూల్చేశారు. ఇప్పుడు మేం ఎక్కడికి వెళ్లాలి?" అని ఓ వ్యాపారి ఆవేదన చెందాడు. తమకు పునరావాసం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు కఠిన చర్యలతో ముందుకు వెళ్తుండగా, మరోవైపు బాధితుల నిరసనలు, న్యాయపరమైన సవాళ్లు ఎదురవుతున్నాయి.

# ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది.ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి.ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తాం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేశ్? రెడ్డి, వంశీ కృష్ణ, వీర్లపల్లి శంకర్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు హాజరయ్యారు.

**మా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు**

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తి చేశామని బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తానని ఆనాడు కేసీఆర్ చెప్పి రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుపై రూ.25 కోట్లే ఖర్చు పెట్టారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ కాంగ్రెస్ హయాంలో వచ్చినవేనని గుర్తు చేశారు. కాళేశ్వరం పూర్తి చేసినట్లు పాలమూరు ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డికి కావాల్సిన 90 టీఎంసీలు బీఆర్ఎస్ తేలేకపోయిందని, తాము తెచ్చి తీరుతామని అన్నారు. పాలమూరుపై బీఆర్ఎస్‌ది సవతి తల్లి ప్రేమ అని అన్నారు. సమీక్ష అనంతరం ఈ మేరకు మాట్లాడారు.

**సమావేశంలో మంత్రులు**

పాలమూరు-రంగారెడ్డి పూర్తి కావాలంటే రూ.లక్ష కోట్లు కావొచ్చని జూపల్లి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 160 టీఎంసీల లభ్యత దృష్ట్యా గ్రావిటీ ద్వారా నీళ్లు తేవచ్చని, పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీల నికర జలాలు సాధించి తీరుతామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను బీఆర్ఎస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్న ఆయన, కృష్ణా జలాల్లో తెలంగాణకు 62 శాతం వాటాపై హక్కు ఉందని స్పష్టం చేశారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ, వేల టీఎంసీలు తీసుకెళ్లిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డికి త్వరలోనే నీటి కేటాయింపులు సాధిస్తామని, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిశామని చెప్పారు. పాలమూరుకు అధిక నిధులు కేటాయించాలని సీఎంను కోరామన్న ఆయన, ప్రాజెక్టుల పూర్తికి అధిక నిధులు కేటాయించేలా ఒత్తిడి తెస్తామన్నారు.

# మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా

మొదటి పేజీ తరువాయి

మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు.నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చేపల వేట నిషేధ కాలానికి గాను 1,30,796 మత్స్యకార కుటుంబాలకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. సీఎం ప్రసంగిస్తుండగానే లబ్ధిదారుల ఫోన్లకు డబ్బులు జమ అయినట్లు సందేశాలు రావడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మత్స్యకారుల హక్కులు, వనరులపై పూర్తి అధికారం

"ఈ తీరం మనది, ఈ బోటు మనదే, ఇక్కడి సంపద కూడా మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు," అని ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా చెప్పారు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదని, తీరప్రాంతంలో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులను కాపాడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండుగా ఉన్నాయని, ఆ నీటి వనరుల్లో చేపల పెంపకం చేసుకునే హక్కును మత్స్యకారులకే కట్టబెట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిష్ సీడ్ అందించాలని మత్స్యశాఖను ఆదేశించినట్లు వెల్లడించారు. మత్స్యకారుల వేటను సులభతరం చేసేందుకు, 60 శాతం సబ్సిడీతో 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు సీవీడ్ సాగు

మత్స్యకార పురుషులతో పాటు, మహిళల ఆర్థిక సాధికారతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మత్స్యకార, డ్వాక్రా సంఘాల మహిళలకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో 'సీవీడ్' (సముద్రపు నాచు) సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని ఆయన హామీ ఇచ్చారు. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీవీడ్, తీరప్రాంత నిఘా కేంద్రం స్టాళ్లను ఆయన సందర్శించి, అధికారుల పనితీరును అభినందించారు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన తీరప్రాంత అభివృద్ధిలో మత్స్యకారులను భాగస్వాములను చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నామని, దీని ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీతకు రూ. 6.19 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటుతో స్థానికులకే ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, మత్స్య రంగం కూడా తీవ్రంగా దెబ్బతిందని చంద్రబాబు ఆరోపించారు. "గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి కుట్రల వరకు వారిది విధ్వంసమే. ఆ విధ్వంసాన్ని సరిదిద్దడానికి మాకు 23 నెలలు పట్టింది. ఇప్పుడు రాష్ట్రం బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది" అని అన్నారు. రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని, రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు, తిరుపతి వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్ వస్తున్నాయని వివరించారు.

బీసీల సంక్షేమమే టీడీపీ డీఎన్ఏ

టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారని, వారికి దశాబ్దాల అనుబంధం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు, వడ్డెర్లకు, గీత కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి జీవన ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ముందే నక్సలిజాన్ని నిర్మూలించాం

మొదటి పేజీ తరువాయి

భద్రతా బలగాల ధైర్యసాహసాలు, త్యాగాల వల్లే నిర్దేశిత గడువు 2026 మార్చి 31 కంటే ముందే దేశం నుంచి నక్సలిజాన్ని అంతం చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన 26వ సెంట్రల్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణమని అన్నారు. కేంద్రం చేపట్టిన నక్సల్స్ రహిత పోరాటానికి చాలా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమకు కనీస సహకారం అందించలేదని ఆరోపించారు. 2023 డిసెంబరు 13న ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పడిన వెంటనే బస్తర్‌లో మిగిలిన నక్సలైట్లను ఏరివేశామని అమిత్ షా తెలిపారు. బస్తర్ ప్రజలు ఇప్పుడు నిర్భయంగా జీవిస్తున్నారన్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధికి చేపట్టిన 'వీర్ గుండాధర్ సేవా దేరా' కార్యక్రమాన్ని కొనియాడారు.

'అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే'

"నక్సల్ బరి నుంచి నక్సలిజం విస్తరించడం మొదలైనప్పటి నుంచి దానికి మద్దతిచ్చే మేధావులు ఒక వాదన వినిపిస్తూ వస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరగనందు వల్లే నక్సలిజం ఉద్భవించిందని చెబుతున్నారు. కానీ అది నిజం కాదు. వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే అని స్పష్టంగా అర్థమవుతుంది. దేశంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల కంటే కూడా వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నాయి. కానీ అక్కడ నక్సలిజం పుట్టలేదు. ఆ ప్రాంతాలు క్రమంగా అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్తున్నాయి. మన బస్తర్, ఇతర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండిపోయాయి." అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు."బస్తర్ ప్రాంతంతో సహా ఈ జిల్లా మొత్తాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర హోం శాఖ ఇక్కడ సుమారు 200 భద్రతా శిబిరాలను ఏర్పాటు చేసింది. ఈ శిబిరాల్లోని జ=ాఖీ, ణ=+, ఛత్తీస్‌గఢ్ పోలీసు సిబ్బంది ఆయా ప్రాంతాల భద్రతను పర్యవేక్షించేవారు. అయితే ఇప్పుడు బస్తర్ నక్సల్ రహితంగా మారింది. ఈ నేపథ్యంలోనే మొదటి దశలో భాగంగా అందులోని 70 శిబిరాలను 'వీర్ షహీద్ గుండాధర్ సేవా దేరా'లుగా మార్చాలని మేము నిర్ణయించాము." అని అమిత్ షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, సోమవారమే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో అమిత్ షా 'షహీద్ వీర్ గుండాధర్ సేవా దేరా జన సువిధా కేంద్రాన్ని' ప్రారంభించారు. ఈ సేవా కేంద్రం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన 371 పథకాల ప్రయోజనాలు ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని వికాస్ రాజ్ సూచించారు. ప్రతి శాఖ నుంచి నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించారు. వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభా ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అన్నారు. పండుగ వాతావరణంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ, సచివాలయం, చార్మినార్ విద్యుత్ దీపాలతో అలంకరించాలని నిర్దేశించారు. రాష్ట్ర వేడుకలకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మే 25వ తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్‌లో సంయుక్త రిహార్సల్స్ నిర్వహించాలని వికాస్ రాజ్ మార్గనిర్దేశం చేశారు.

# దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్‌కు పిలుపు

- **ఆన్‌లైన్ ఔషధ విక్రయాలపై వ్యతిరేకత**
- **ఈ-ఫార్మసీల నియంత్రణకు డిమాండ్**
- **చిన్న మెడికల్ షాపుల జీవనంపై ఆందోళన**
- **కఠిన నిబంధనలు అమలు చేయాలని వ్యాపారుల విజ్ఞప్తి**
- **ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలపై ప్రభుత్వ దృష్టి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల యజమానులు మే 21న బంద్‌కు పిలుపునివ్వడం వైద్య, ఔషధ రంగంలో చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా ఆన్‌లైన్ ఫార్మసీల కార్యకలాపాలు, ఔషధ విక్రయాలపై నియంత్రణ లేకపోవడం, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలపై నిరసన వ్యక్తం చేస్తూ పలు ఫార్మసీ సంఘాలు ఆందోళన బాట పట్టాయి.

**బంద్‌కు ప్రధాన కారణాలు**

దేశంలో ఈ-ఫార్మసీల సంఖ్య వేగంగా పెరుగుతోంది. మొబైల్ యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా మందులు ఇంటికే చేరుతున్నాయి. అయితే సరైన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే కొన్ని మందులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని మెడికల్ షాపుల యజమానులు చెబుతున్నారు. మరోవైపు భారీ డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని వారు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటల సేవలు అందిస్తున్న చిన్న ఫార్మసీలు క్రమంగా మూతపడే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వ్యాపారుల ప్రధాన డిమాండ్లు**

**మెడికల్ షాపుల సంఘాలు ప్రభుత్వానికి పలు డిమాండ్లు వినిపిస్తున్నాయి.**

- ఆన్‌లైన్ ఫార్మసీలపై కఠిన నియంత్రణ
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలపై నిషేధం
- డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం
- భారీ డిస్కౌంట్ విధానాలపై నియంత్రణ
- లైసెన్స్ నిబంధనలను అన్ని ప్లాట్‌ఫార్మ్‌లకు సమానంగా అమలు చేయడం
- చిన్న మెడికల్ షాపులకు రక్షణ చర్యలు తీసుకోవడం

**ప్రభుత్వ వైఖరి**

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ-ఫార్మసీల నియంత్రణపై చట్టపరమైన మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు పలుమార్లు తెలిపింది. అయితే డిజిటల్ ఆరోగ్య సేవలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆన్‌లైన్ వ్యవస్థలను పూర్తిగా నిలిపివేయాలనే ఆలోచనలో లేదని తెలుస్తోంది.

ప్రజలకు మందులు సులభంగా అందుబాటులోకి రావడం, ఇంటి వద్దకే డెలివరీ సేవలు వంటి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా చూస్తున్నప్పటికీ... నిబంధనల ఉల్లంఘన, నకిలీ మందుల




విక్రయం, ప్రిస్క్రిప్షన్ దుర్వినియోగం వంటి అంశాలపై కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**ప్రజలపై ప్రభావం**

మెడికల్ షాపుల బంద్ కారణంగా సాధారణ ప్రజలు, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. డయాబెటిస్, బీపీ, గుండె సంబంధిత వ్యాధుల మందులు ప్రతిరోజూ అవసరమయ్యే రోగులకు చికాకులు తలెత్తవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే అత్యవసర సేవలు అందించే కొన్ని ఫార్మసీలు తెరిచే అవకాశం ఉన్నట్లు సంఘాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు, అత్యవసర వైద్య సేవలపై ప్రభావం పడకుండా చర్యలు తీసుకునే అవకాశముంది.

**పరిష్కారం ఎటు..?**

ఈ సమస్యకు సమతుల్య పరిష్కారం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. డిజిటల్ సేవలను ప్రోత్సహిస్తూ... మరోవైపు చిన్న వ్యాపారుల జీవనోపాధిని కూడా కాపాడే విధంగా విధానాలు ం ా ఎా ం ది ం చా ల ని అభిప్రాయపడుతున్నారు. ఆన్‌లైన్ ఫార్మసీలకు స్పష్టమైన చట్టబద్ధ నిబంధనలు, ప్రిస్క్రిప్షన్ ధృవీకరణ వ్యవస్థ, మందుల నాణ్యత పర్యవేక్షణ, డిస్కౌంట్ పరిమితులు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటే వివాదానికి పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మెడికల్ రంగంలో నెలకొన్న ఈ వివాదం... సంప్రదాయ వ్యాపార విధానాలు మరియు డిజిటల్ సేవల మధ్య పెరుగుతున్న పోటీకి ప్రతిబింబంగా కనిపిస్తోంది.

# ఉద్యమకారులను పూర్తిగా అవమానపరిచే విధంగా కేకే కమిటీ

**ప్రభుత్వం పనికిరాని కమిటీలతో కాలయాపన చేయొద్దు**
**టియుజెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ**


**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను పూర్తిగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నదని రాష్ట్ర టియుజెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని అనేక రకాల కష్ట నష్టాలను ఎదుర్కొని, చాలా బాధలను అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం పనికిరాని కమిటీలతో కాలయాపన చేయొద్దని, కేకే కమిటీలో అన్ని ఉద్యమ సంఘాల నాయకుల పేర్లు చేర్చుకోవాలని, మహిళలు అసలే లేరని, మహిళలను కూడా అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం తీరు బాగాలేదని అవసరమైతే జిల్లాలో, మండలలో, గ్రామాలలో ఉన్న అన్ని రకాలుగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని, మొదటగా అందరూ చెప్పిన విధంగానే అమరవీరుల కుటుంబాలను, జైలు జీవితం గడిపిన కుటుంబాలను, మరియు కేసులు ఉన్నవారిని ఎఫ్ఐఆర్ రికార్డ్ లో పేర్లు నమోదు అయిన వారిని, బైండోవర్ కేసులో ఉన్న వారిని, పేపర్ కటింగ్ లు ఉన్న వారిని, వెనుక ఉండి తెలంగాణ ఉద్యమానికి సహకరించిన వారిని కూడా అందరిని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులుగా గుర్తించి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర టియుజెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అన్ని రకాల కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ప్రభుత్వం ఈ విధంగా అవమానపరచడం సరైన విధానం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ... లేనిపక్షంలో అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



## ధాన్యం కొనుగోళ్లలో అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, నిర్ణీత సమయంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, పౌరసరఫరాల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో డాటా నమోదు, ట్రక్ షీట్ తయారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా పనిచేయాలని సూచిస్తూ, 24 గంటల్లోగా పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని రైస్ మిల్లుల వద్ద లారీలు నిలిచిపోతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, వెంటనే లారీలను ఖాళీ చేసి ధాన్యాన్ని దిగుమతి చేయాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా మిల్లుల వద్ద తహసీల్దార్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కొంతమంది మిల్లర్లు సహకరించడం లేదని సమాచారం ఉందని, ప్రతి మిల్లులో ఎంత ధాన్యం దిగుమతి చేశారన్న వివరాలను సేకరించి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కరించాలని సూచించారు. పోలీసులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం రవాణా, లారీల కదలికలు, దిగుమతి ప్రక్రియ సజావుగా జరిగేలా





చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ మండలాల వారీగా ట్యాబ్ నమోదు, ట్రక్ షీట్ వివరాలను సిద్ధం చేసి పర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 5 లక్షల 32 వేల 655 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. 5 వేల 573 మంది రైతుల ఖాతాల్లో రూ. 89 కోట్ల 85 లక్షలు జమ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ వెల్లడించారు. అలాగే రైతుల ధాన్యం రక్షణ కోసం 3 వేల 520 టార్పాలిన్ కవర్లు పంపిణీ చేసినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ ఉప కలెక్టర్ ఉమా హారతి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సినీ ఇండస్ట్రీలో ఘోరం.. లేడీ సింగర్ కిడ్నాప్, దారుణ హత్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, మెయిన్ డెస్క్:** పంజాబ్ సినీ ఇండస్ట్రీలో భయానక ఘటన చోటుచేసుకున్నది. ప్రముఖ పంజాబీ గాయని, మేకప్ ఆర్టిస్ట్ ఇందర్ కౌర్ అనుమానాస్పద స్థితిలో ఓ కాలువలో శవమై తేలారు. లూధియానా జిల్లా నీలోన్ పరిధిలోని సిర్హింద్ కాలువలో ఆమె డెడ్‌బాడీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బలవంతంగా పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించడం వల్లే ఆమెను కిడ్నాప్ చేసి, హత్య చేశారని బాధితురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**తుపాకీతో బెదిరించి కిడ్నాప్..**


పోలీసుల కథనం మేరకు మే 13న సాయంత్రం జమాల్‌పూర్ లోని తన నివాసం నుంచి కారులో కిరాణా సామాగ్రి కొనేందుకు ఇందర్ కౌర్ బయటకు వెళ్లారు. అయితే, ఆమె మళ్లీ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు మే 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రధాన నిందితుడు తన అనుచరులతో కలిసి ఇందర్‌ను తుపాకీతో బెదిరించి, కారుతో సహా కిడ్నాప్ చేశాడని వారు ఆరోపించారు. ఇందర్ కౌర్ సోదరుడు జోతీందర్ సింగ్ ఈ ఘటనపై సంచలన విషయాలు వెల్లడించారు. మోగా ప్రాంతానికి చెందిన సుఖ్విందర్ సింగ్ అనే వ్యక్తితో ఇందర్ కౌర్‌కు కొన్నేళ్ల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. అయితే, సుఖ్విందర్‌కు ఇదివరకే పెళ్లయి, పిల్లలు ఉన్నారనే నిజం ఇందర్‌కు ఆలస్యంగా తెలిసింది. దీంతో ఆమె అతనితో మాట్లాడటం మానేసి, దూరం పెట్టింది. అతను పెళ్లి చేసుకోవాలని వేధించినా



ఒప్పుకోలేదు. ఈ కక్షతోనే అతను తన చెల్లెలిని పొట్టనబెట్టుకున్నాడని జోతీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు సుఖ్విందర్ సింగ్ కెనడా నుండి నేపాల్ మీదుగా రహస్యంగా పంజాబ్‌కు చేరుకున్నాడని, హత్య చేసిన అనంతరం అతను తిరిగి కెనడాకు పారిపోయాడని ఇందర్ కౌర్ ఆరోపిస్తున్నారు.

**కేసు నమోదు.. పోలీసుల దర్యాప్తు..**

స్థానికుల సమాచారంతో కాలువలో పడి ఉన్న డెడ్‌బాడీని పోలీసులు వెలికితీశారు. కుటుంబ సభ్యులు ఆమెను ఇందర్ కౌర్‌గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులపై కిడ్నాప్, హత్య కేసులు నమోదు చేసి, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు.



# ఎమ్మెల్యే బీర్లకు గౌడ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బేగంపేట గ్రామ గౌడ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బేగంపేట గ్రామ గౌడ సంఘం నాయకులు మంగళవారం యాదగిరిగుట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. గౌడ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ సహకారం అందించాలని వారు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బాహుపేట వెంకటయ్య గౌడ్ ఉపాధ్యక్షులు జెల్ల బిక్షపతి గౌడ్ కార్యదర్శి తోట సత్తయ్య గౌడ్ డైరెక్టర్లు పెద్దోళ్ల రమేష్, దూసరి రవి గౌడ్, బొమ్మగాని బాలనరసయ్య గౌడ్, జెల్ల బాలనరసయ్య గౌడ్, తులసి ఆంజనేయులు గౌడ్, ప్యాట మల్లేష్ గౌడ్, వార్డ్ మెంబర్ సభ్యులు తులసి ఇందు గణేష్ గౌడ్, జెల్ల భాస్కర్ గౌడ్, నాయకులు, తోట మల్లేశం గౌడ్, ప్యాట కిష్టయ్య, జెల్ల వెంకటయ్య, జెల్ల ప్రభాకర్, జెల్ల కరుణాకర్ గౌడ్, నమిలి మల్లేష్ జెల్ల కనకయ్య, తులసి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, యాదగిరి, మూల శ్రీను, పులి సత్తయ్య, మూల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# భర్తని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళకు బాల్య స్నేహితుల ఆర్థిక సహాయం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక – రాజీవ్ నగర్ కాలనీ (గాంధీనగర్) లో నివాసం ఉంటున్నటువంటి దారా సునీత, భర్త దారా రాజు మే 02 న గుండెపోటుతో అకాల మరణం చెందారు. సునీత ఇద్దరి ఆడపిల్లలు పెట్టుకుని దిక్కుతోచని దయనీయస్థితిలో ఉన్నది. ఆ విషయం తెలుసుకున్న సారపాక గవర్నమెంట్ స్కూల్ లో 1997 సంవత్సరంలో 7వ తరగతి తమతో పాటు చదివిన చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి సునీతకు కొంత ఆర్థిక సహాయము అదేవిధంగా రెండు నెలలు నిత్య అవసరాలు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఫీ, నర్సింహారావు, కుమార్, మోహన్, హరింద్రచారి, ప్రవీణ్, సిద్ది రాజు ఇంకా కొంతమంది స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సమస్యల సాధనకై సమ్మె బాట పట్టిన వివోఏ లు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో తమ సమస్యల సాధనకై వివోఏ (గ్రామ సంఘం అసిస్టెంట్) జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక మండలం లోని వివోఏలు సమ్మె బాట పట్టారు. మంగళవారం స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయం ముందు నిరసన తెలియజేసి రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష మాట్లాడుతూ... సుమారు గత ఇరవై ఏండ్లుగా గ్రామ సంఘాల అసిస్టెంట్స్ గా పని చేస్తున్నా మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదని, చాలీ చాలని జీతాలతో జీవనాన్ని గడుపుతున్నాము అని వివోఏ లకు కనీసం వేతనం ఇరవై వేల రూపాయలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివోఏ లకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలని వివోఏ ల మెడమీద కత్తిలా వేలాడుతున్న జీవో 58 ను సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివోఏ ల సంఘం నాయకులు మర్యాల నాగభూషణం, వేముల నర్సింహ్మా, తవిటి స్వప్న, పాశం శ్యామల, ఎస్ఆర్ కిషన్, కానుకుంట్ల శ్రీనివాస్, ఎం.జయమ్మ, పోలేపాక భాగ్యమ్మ, కోరకొప్పుల సుధాకర్, నోముల సరిత, కొమ్ము సుచరిత, భూషి ఉపేంద్ర, మర్రిపల్లి ప్రమీల, ఏశబోయిన లావణ్య, ఎం. విజయలక్ష్మీ, ఉప్పల విజయ, నామాల రాజు, కే.మౌనిక, యాస మహేశ్వరీ, జీడిమల్ల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులకు సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పదవ తరగతిలో 560 కి పైగా మార్కులు సాధించిన అన్ని జిల్లాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులకు మంగళవారం రవింద్రభారతిలో ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని గుల్లెన తేజస్విని, జిహెచ్ఎం విజయలక్ష్మి ప్రముఖుల చేత సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో, ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారపు రవిందర్, తెలంగాణ ఉద్యమనేత కోదండరాం, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ కార్డియాలజిస్ట్ కస్తూరి శ్రీధర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, హైదరాబాద్ డిఈఓ రోహిణి, ప్రముఖ మోటివేషనల్ వక్త గంపా నాగేశ్వర్ రావ్, మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి ఘన నివాళులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, నారాయణ ఖేడ్ :**
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రముఖ నాయకుడు, మాజీ మొదటి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు, సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మహానేత కామ్రేడ్ పుచలపల్లి. సుందరయ్య వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, పుచలపల్లి సుందరయ్య జీవితాంతం పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహానేత అని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుందరయ్య పాత్ర చారిత్రాత్మకమైందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు, దోపిడీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసి భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. వేలాది మంది రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొన్న వెట్టిచాకిరీ, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి ధైర్యంగా ఉద్యమాలు నడిపిన గొప్ప విప్లవ నాయకుడు సుందరయ్య అని అన్నారు. సమాసమాజ నిర్మాణం కోసం, పేదల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు నర్సింలు పార్టీ సభ్యులు అరుణ్ రాములు శ్రీను నిఖిల్ రమేష్ ఉన్నారు.

# బేగంపేటలో ఇందిరమ్మ గృహా నిర్మాణాలను పరిశీలించిన ఇన్‌చార్జ్ ఎంపిడిఓ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బేగంపేట గ్రామపంచాయతీని మంగళవారం రోజు మండల అభివృద్ధి అధికారి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ.ఇన్నారెడ్డి సందర్శించి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మరియు మండల హౌసింగ్ ఏఈ వివేకానంద పాల్గొని గృహ నిర్మాణాల పురోగతిని అధికారులకు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు మొత్తం 28 గృహాలు మంజూరు కాగా, ప్రస్తుతం 20 ఇండ్ల నిర్మాణం పూర్తయినట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. మిగిలిన గృహాల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాకిస్తాన్ వీధులకు తిరిగి హిందూ, సిక్కు పేర్లు..! షాకింగ్ రీజన్..!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19 :**
స్వాతంత్రం తర్వాత 80 ఏళ్లుగా ఇస్లామిక్ దేశంగా కొనసాగడమే కాకుండా, అంతకు ముందు దేశ విభజన సమయంలో ఉన్న వారసత్వ కట్టడాలు, పేర్లను మార్చేసిన పాకిస్తాన్.. ఇప్పుడు బిగ్ యూటర్న్ తీసుకుంది. ఎనిమిది దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఉన్నట్లుండి లాహోర్ లోని పలు వీధులకు ముస్లిం పేర్లు తీసేసి హిందూ, సిక్క, జైనుల పేర్లు పెడుతోంది. ఇవన్నీ స్వాతంత్రానికి, దేశ విభజనకు పూర్వం ఆయా వీధులకు, ప్రాంతాలకు ఉన్న పేర్లే. అయితే వీటి మార్పు వెనుక కారణాలపై చర్చ జరుగుతోంది.తాజాగా లాహోర్ లోని ఇస్లాంపురా అధికారిక సైన్‌బోర్డులపై 'కృష్ణ నగర్' అని, బాబ్రీ మసీదు చౌక్ తిరిగి 'జైన్ మందిర్ చౌక్'గా, రెహమాన్ గల్లీ మళ్ళీ 'రామ్ గల్లీ'గా పేరు మార్చారు. గత రెండు నెలల్లో కనీసం తొమ్మిది ప్రదేశాల పేర్లు ఇప్పటికే మార్చేశారు. అలాగే మరెన్నో పేర్లు తమ 'పాత వైభవాన్ని' తిరిగి పొందడానికి సిద్ధంగా ఉన్నాయి. సన్నత్ నగర్ కాస్తా సంత్ నగర్ గానూ, మౌలానా జాఫర్ అలీ ఖాన్ ఛౌక్ కాస్తా లక్ష్మీ ఛౌక్ గానూ, ముస్తఫాబాద్ కాస్తా ధరంపురగా, సర్ అగా ఖాన్ ఛౌక్ కాస్తా డేవిస్ రోడ్ గా, అల్లామా ఇక్బాల్ రోడ్ కాస్తా జైల్ రోడ్ గా మారిపోయాయి.అలాగే ఫాతిమా జిన్నా రోడ్ కాస్తా క్వీన్స్ రోడ్ గానూ, బాగ్-ఎ-జిన్నా కాస్తా లారెన్స్ గార్డెన్స్, ఇస్లాంపురా -కాస్తా కృష్ణ నగర్ గా, హమీద్ నిజామి రోడ్ కాస్తా టెంపుల్ స్ట్రీట్ గా, నిష్తర్ రోడ్ కాస్తా బ్రాండ్రెత్ రోడ్ గా, గాజియాబాద్ కాస్తా కుంహర్‌పురా గా, జీలానీ రోడ్ కాస్తా ఔట్‌ఫాల్ రోడ్ గా, షాహరా-ఇ-అబ్దుల్ హమీద్ బిన్ బదీస్ కాస్తా ఎంప్రెస్ రోడ్ గా పేరు మార్చుకుంటున్నాయి. అయితే ఈ పేర్ల మార్పు వెనుక పెద్ద ప్లానే ఉన్నట్లు తెలుస్తోంది. పంజాబ్ ప్రభుత్వం చేపట్టిన 'లాహోర్ హెరిటేజ్ ఏరియా రివైవల్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇలా పేర్లు మారుస్తున్నారు. దేశ సాంస్కృతిక రాజధాని లాహోర్‌కు విభజనకు పూర్వం ఉన్న వారసత్వాన్ని తిరిగి తీసుకురావడమే దీని లక్ష్యం.మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కలల ప్రాజెక్ట్ ఇది, దీని విలువ 50 బిలియన్ రూపాయలు. విభజన తర్వాత పాకిస్తాన్‌లో మైనారిటీల (ముఖ్యంగా హిందువులు, సిక్కులు) పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వారిపై అణచివేత, బలవంతపు మత మార్పిడులు, ఆస్తుల ఆక్రమణ, దేవాలయాల కూల్చివేత వంటి సంఘటనలు తరచుగా జరిగాయి. దశాబ్దాల ఇస్లామీకరణతో రూపుదిద్దుకున్న దేశంలో ఈ పేరు మార్పిడి కార్యక్రమం దాదాపు ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పాత పేర్లను పునరుద్ధరించడం ద్వారా, పాకిస్తాన్ తాను "తీవ్రవాద ప్రతిష్టను" వదులుకొని, సహనశీల, సమ్మిళిత, బహుళ సాంస్కృతిక దేశంగా మారుతోందని అంతర్జాతీయ సమాజానికి, ముఖ్యంగా పశ్చిమ దేశాలకు చాటిచెప్పాలని కోరుకుంటోంది. తద్వారా దౌత్య, ఆర్థిక సహాయాన్ని సులభతరం చేయడమే దీని లక్ష

# సంక్షోభం వేళ భారత్ కు పుతిన్.. కీలక పరిణామం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్ :**
భారత్- రష్యా మధ్య బంధం దశాబ్దాలుగా పటిష్టంగా కొనసాగుతోంది. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ లో పర్యటించనున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 12-13 మధ్య న్యూఢిల్లీలో జరిగే 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ హాజరుకానున్నారు. ఈ విషయాన్ని రష్యా ప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ ఏడాది కాలంలో పుతిన్.. భారత్ కు రావడం ఇది రెండో సారి కావడం విశేషం. గతేడాది డిసెంబర్ లో జరిగిన 23వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ హాజరైన విషయం తెలిసిందే.ఈ సారి బ్రిక్స్ సమావేశాలు భారత్ అధ్యక్షతన జరుగుతోంది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆధ్వర్యంలో ఈ ఉన్నతస్థాయి సమావేశాలు జరగనున్నాయి. ఈ సదస్సులో పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సమావేశం కానున్నారు. అదే విధంగా.. ఈ ఏడాది చివర్లో వార్షిక సదస్సు కోసం ప్రధాని మోదీ కూడా రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ధ్రువీకరించారు.ఇక ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన తరుణంలో ప్రపంచ వాణిజ్య వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. భారత్ చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఇందులో 60 నుంచి 65 శాతం వరకు చమురు హార్మూజ్ జలసంధి ద్వారానే భారత్ కు చేరుతుంది.ఈ వాణిజ్య మార్గం మూసివేసిన నేపథ్యంలో భారత్ లో పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తింది. ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా రష్యా నుంచి భారత్ ముడి చమురు, ఎరువులు, కోకింగ్ కోల్ సరఫరాలను కొనసాగించడం అలాగే స్థానిక కరెన్సీలలో వ్యాపారాన్ని బలోపేతం చేయడంపై ఇరు దేశాలు ఈ సదస్సులో చర్చించే అవకాశం ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఇక భారత్- రష్యా మధ్య దశాబ్దాలుగా సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. భారత్, రష్యాల బంధాన్ని ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యంగా పిలుస్తారు.

# ఉగ్రవాదంపై 'నో కాంప్రమైజ్': ప్రధాని మోదీ సంచలనం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్:**
ఉగ్రవాదంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై నో కాంప్రమైజ్.. నో డబుల్ స్టాండర్డ్స్ అని స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో ప్రపంచ దేశాల వైఖరి స్పష్టంగా ఉండాలని తెలిపారు. ఈ మేరకు పాకిస్థాన్ పై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద చర్యలను కొన్ని దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సమర్థించుకోవడం సరికాదని హితవు పలికారు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే శక్తులపై అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా పోరాడాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రస్తుతం నార్వే పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన 3వ ఇండియా-నార్డిక్ శిఖరాగ్ర సదస్సు లో ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇక ఈ సదస్సులో భారత్ తోపాటు ఐదు నార్డిక్ దేశాలైన నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, ఐస్ లాండ్, డెన్మార్క్ లు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి. ఈ ప్రకటనలో గతేడాది ఏప్రిల్ 22 న జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని అలాగే దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో నవంబర్ 2025 లో జరిగిన ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండించాయి. సరిహద్దులో ఉగ్రవాదాన్ని అంతం చేయాలని పేర్కొన్నాయి. అలాగే ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అడ్డుకోడానికి ఐక్యరాజ్యసమితి, ఎఫ్ఏటీఎఫ్ వేదికల ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలని నేతలు తీర్మానించారు.

ఉక్రెయిన్- రష్యా యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అయినా కేవలం సైనిక చర్యల ద్వారా ప్రపంచ శాంతి రాదని, చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. క్లీన్ ఎనర్జీ, డిజిటలైజేషన్, వాణిజ్యం, గ్లోబల్ సప్లై చైన్ సురక్షితం చేయడం వంటి అంశాలపై నార్డిక్ దేశాల ప్రధానులతో మోదీ విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇటీవల భారత్- ఈఎఫ్టీఏ మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం ద్వారా నార్డిక్ దేశాల నుంచి భారత్ లో పెట్టుబడులు భారీగా పెరగనున్నాయని ఇది సరికొత్త సువర్ణ అధ్యాయానికి నాంది అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# పలువురి మృతదేహాలకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆత్మకూరు మండలం రేగులకుంట గ్రామానికి చెందిన తండ రవి గౌడ్ గుండెపోటుతో మృతి చెందడం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేగులకుంట గ్రామానికి చేరుకొని తండ రవి గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తండ రవి గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

**మోటకొండూరు మండలం** తెర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గంగుల సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలు కృషి చేసిన సంజీవ రెడ్డి మృతిచెందిన వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే వెంటనే తెర్యాల గ్రామానికి చేరుకొని వారి మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.



**గుండాల మండలం** రామారం గ్రామానికి చెందిన 5వ వార్డు సభ్యురాలు కానుగంటి మంజుల కరెంట్ షాక్‌కు గురై మృతిచెందడం చాలా బాధాకరమన్నారు. వారి మృతిచెందిన వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే రామారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మంజుల పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తామని హామీ ఇచ్చారు. మంజుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హాఫీజ్‌పేట్ డివిజన్ ప్రజలకు అతి త్వరలో ఈర్ల చెరువు మరియు బచ్చికుంట చెరువుల సుందరీకరణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, శేరిలింగంపల్లి:** ఎన్నో సంవత్సరాలుగా స్థానికులు ఎదురుచూస్తున్న ఈర్ల చెరువ (వైశాలి నగర్) మరియు బచ్చికుంట (హుడా కాలనీ) సుందరీకరణ ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. స్థానిక శాసనసభ్యులు ఆరికెపూడి గాంధీ మరియు గౌతమ్ గౌడ్ ల విశేష కృషి, శ్రమతో ఈ సుందరీకరణ పనులు వేగంగా పూర్తవుతున్నాయి. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చేందుకు విస్తృతమైన అభివృద్ధి పనులు చేపట్టారు.

**వాకింగ్ ట్రాక్‌లి:** కాలనీవాసుల ఆరోగ్య, వినోద అవసరాల కోసం ఒక ఆధునిక వాకింగ్ ట్రాక్ నిర్మించబడింది.

**ప్రయోజనాలు:** ఈ అభివృద్ధి పనులు భూగర్భ జలాల పునరుద్ధరణకు మరియు స్థానిక జీవవైవిధ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి.

**హర్షం:** ఈ ప్రాజెక్ట్ త్వరలోనే అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ తేదీ మరియు సమయం వివరాలు అతి త్వరలోనే అధికారికంగా ప్రకటించబడతాయి

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బీర్ల



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో జరిగిన కార్యక్రమంలో రాజపేట మండలంలోని పలు గ్రామాలు పారుపల్లి, నెమిల, సింగారం, జాల, పుట్టగూడెం, బేగంపేట, కుర్రారం, చల్లూరు, రాజపేట, బొందుగుల, కొండ్రెడ్డి చెరువు, కాసగూడెం, పాముకుంట, కల్వపల్లి, రేణికుంట, దూది వెంకటాపురం గ్రామాల లబ్ధిదారులు చెక్కులు అందుకొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, మేడిశెట్టి సురేష్, చల్లూరు గ్రామ ఉపసర్పంచ్ బొంత సుధాకర్, మెండు సంతోష్ రెడ్డి, మహేశ్వరం సుధాకర్, బొంత సుధాకర్ తదితరులున్నారు.

# భారత్‌కు అమెరికా మెగా రక్షణ ప్యాకేజీ.. రూ. 3,500 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్:** భారత్–అమెరిక మధ్య మెగా రక్షణ ప్యాకేజీ డీల్ కుదిరింది. భారత సైన్యానికి చెందిన అత్యాధునిక 'అపాచీ' అటాక్ హెలికాప్టర్లు, ఏమ్ 777' అల్ట్రా–లైట్ హోవిట్జర్ ఫిరంగుల సహాయక సేవలు, రక్షణ పరికరాల సరఫరా కోసం సుమారు 428 మిలియన్ డాలర్ల (దాదాపు ?3,500 కోట్లకు పైగా) ఒప్పందానికి అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. ఇండో–పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతికి ప్రధాన భాగస్వామిగా ఉన్న భారత్‌తో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ డీల్ దోహదపడుతుందని అమెరికా పేర్కొంది. ఇందులో భాగంగా అపాచీ' హెలికాప్టర్ల దీర్ఘకాలిక నిర్వహణ, లాజిస్టిక్స్ సేవల కోసం 198.2 మిలియన్ డాలర్లను కేటాయించగా, దీనికి బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తాయి.మరోవైపు సరిహద్దుల్లో అత్యంత కీలకమైన ఏమ్ 777ఎ2' హోవిట్జర్ ఫిరంగుల విడిభాగాలు, మరమ్మతులు, సాంకేతిక సహాయం, శిక్షణ కొరకు 230 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. దీనికి బి ఎ ఇ సిస్టమ్స్ కాంట్రాక్టర్‌గా ఉంటుంది. ఈ అత్యాధునిక సేవలు, పరికరాలను తమ సాయుధ దళాల్లో విలీనం చేసుకోవడం భారతదేశానికి చాలా సులువైన విషయమని అమెరికా ప్రశంసించింది. ఈ మెగా రక్షణ ఒప్పందం ద్వారా భారత్ ప్రస్తుత, భవిష్యత్ ప్రాంతీయ ముప్పులను మరింత సమర్థవంతంగా ఎదుర్కొని, తన దేశీయ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోగలదని వైట్ హౌస్ స్పష్టం చేసి

# పెట్రోల్‌పై కేంద్రం మరో బిగ్ స్టెప్.. ఇథనాల్ బ్లెండింగ్ పర్సంటేజ్ భారీగా పెంపు!





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్:** దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్లో సంక్షోభాన్ని తట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు ముడి చమురు దిగుమతుల భారాన్ని తగ్గించుకునేలా పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ శాతాన్ని ఏకంగా 30 శాతానికి పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ నిర్ణయానికి అనుగుణంగా 'ది బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' సరికొత్త ప్రమాణాలతో కూడిన నోటిఫికేషన్‌ను అధికారికంగా జారీ చేసింది. ఇందులో ఈ22, ఈ25, ఈ27, ఈ30 ఇంధన బ్లెండ్స్ కు సంబంధించిన సరికొత్త నాణ్యతా ప్రమాణాలను బీఐఎస్ ఖరారు చేసింది. అంటే రాబోయే రోజుల్లో వాహనదారులు తమ వాహనాల్లో 30 శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను ఉపయోగించుకోవచ్చు.

**లక్ష్యం 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్..**

భవిష్యత్తులో దేశీయంగా 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించడమే మోడీ ప్రభుత్వ అంతిమ లక్ష్యమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇక అత్యధిక మోతాదులో ఇథనాల్ కలిపే ఈ85, పూర్తి ఇథనాల్‌తో నడిచే ఈ 100 ఇంధన రకాలకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలను సైతం కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. ఈ పరిణామంతో దేశంలో ఫ్లెక్స్–ఫ్యూయల్ వాహనాల తయారీ వేగవంతం కానుంది. అలాగే చెరకు, మొక్కజొన్న పండించే దేశీయ రైతులకు భారీగా లబ్ధి చేకూరడంతో పాటు, పెట్రోల్ ధరల భారం నుంచి సామాన్యుడికి భారీ ఉపశమనం లభించనున్నట్లుగా తెలుస్తోంది.

# సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులను ఎవరైనా డబ్బులు అడిగితే కటిన చర్యలు....

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆలేరు నియోజజవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన 323 మంది లబ్దిదారుల చెక్కులను స్వయంగా బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. బొమ్మలరామారం 37,తుర్కపల్లి 42, యాదగిరిగుట్ట మండలం, పట్టణం,61, ఆలేరు 22, మూట కొండూరు 28, ఆత్మకూరు 39, రాజపేట 31,గుండాల 29, మిగతావి 35 మొత్తం 323 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త అర్థం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా ప్రజలకు అందిస్తోందన్నారు. మధ్యవర్తులు, పైరవీలు, కమిషన్లకు తావులేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం నేరుగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పెన్షన్, రేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగినా, కిరాయిల పేరుతో ఇబ్బంది పెట్టినా వెంటనే అధికారులకు లేదా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని బీర్ల ఐలయ్య తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి



నంద్యాల నూనెపల్లి, మే 19 ): ఆళ్లగడ్డలో ఇటీవల నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్సరెన్స్ ద్వారా ఫిర్యాదుల పరిష్కార ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 31 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 578 పిర్యాధులు అందగా వాటి పరిష్కారానికి 93 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కేవలం 34 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కావడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమస్యకు శాస్వత పరిష్కారం చూపిన తర్వాతే దరఖాస్తులను క్లోజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల పరిధిలోని పెండింగ్ సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంకాలం ఆర్డీఓలు సమీక్షలు నిర్వహిస్తూ శాఖల పనితీరును పర్యవేక్షించాలన్నారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం

### 1990 - 1991 ఎస్ఎస్సి బ్యాచ్ గెట్ టూ గెథెర్ సందడి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, షాద్నగర్ :** స్నేహం అంటే ఇలా ఉండాలి అన్నట్టు 1990–1991 ఎస్ఎస్సి బ్యాచ్ చిన్ననాటి మిత్రులు గెట్ టూ గెథెర్ ప్రోగ్రామ్ షాద్ నగర్ పట్టణం లోని మా కన్వెన్షన్ లో కలిసిమెలిసి జరుపుకున్నారు. అందరు ఫరూక్నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్న తరుణంలో చిన్ననాటి స్నేహితులు ఒకేచోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు, ముచ్చట్లు, కలిసి చేసిన సరదాలు పంచుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా స్నేహితులు అందరు తమ తమ అనుభవాలు పంచుకుంటూ ఎల్లప్పుడూ అందరు ఇలాగే మళ్ళీ మళ్ళీ కలుసుకోవాలని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కోతుల నుండి రైతులను, ప్రజలను కాపాడాలని తహసిల్దార్ కు వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలో కోతుల బెడద నుండి రైతులను ప్రజలను కాపాడాలని కోరుతూ మంగళవారం సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ మార్త జగదీశ్వర్ తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు హామీ ఇచ్చారు.

# జాతీయ అవార్డు తీసుకున్న పెద్ద పట్ల మంజుల



**సంగారెడ్డి మే 19 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు–2026 సంవత్సరానికి గాను ఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో పెద్దపట్ల మంజుల జాతీయ అవార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అవార్డు ను అందుకున్నారు ఈ మేరకు ఆదివారం ఆమె కు జాతీయ కమిటీ సభ్యులు , వైష్ణవి జన కళ్యాణ్ ఫౌండషన్ లౌసియాన రీసర్చ్ యూనివార్సిటీ వారు ప్రశంశ పత్రం మరియు మెమోంటో ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరల క్రితం స్థాపించిన లౌసియాన రీసర్చ్ యూనివార్సిటీ వైష్ణవి జన కళ్యాణ్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక కార్యకర్తలకు ఉద్యమకారులకు, రచయితలకు, కవులకు ఈ అవార్డును అందజేస్తున్నామని చెప్పారు. ఇ నెల 17 వ తేది న ఢిల్లీలో జరిగిన ఫెడరేషన్ మహాసభలో డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును పెద్దపట్ల మంజుల అందుకున్నారు సామాజికంగా, రాజకీయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలను మంజుల చైతన్యవంతం చేస్తున్నారని, ముఖ్యంగా బహుజన రాజ్యాధికార ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కరోనా సమయంలో చాలామంది కి నిత్యావసర వస్తువులతో పాటు మాస్కులను పంపిణి చేసి తనకున్న మానవత్వాన్ని చాటుకున్నారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమలను ఇంకా రెట్టింపు చేయాలన్నారు అనంతరం మంజుల మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని, ఇందుకు సహకరించిన సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ,కాశపాగ ఇమ్మయ్య లకు ధన్యవాదములు తెలియచేశారు.తమ పరిసర ప్రాంతాల ప్రజలకు సేవ చేయాలనే బాధ్యత మరింత పెరిగిందని ఆమె అన్నారు.

### షాకింగ్ ఘటన... మద్యం తాగించి

# బీటెక్ విద్యార్థినిపై క్లాస్ మేట్ అత్యాచారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, మెయిన్ డెస్క్:** సమాజంలో రోజురోజుకూ మహిళలు, బాలికలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతూనే ఉన్నాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కొన్ని మానవ మృగాలు ప్రవర్తిస్తున్నాయి. ఆడపిల్ల అయితే చాలు అని మృగాళ్లలా మీదపడిపోతున్నారు. వావి వరసలు మరచి అత్యాచారాలకు తెగబడుతున్న వారు మరోవైపు ఉన్నారు. తమ కామ వాంఛ కారణంతో ఎన్నో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోక్సో, నిర్భయ, దిశ లాంటి ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా.. కఠినంగా శిక్షించినా ఇలాంటి ఘటనలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ లో షాకింగ్ ఘటన జరిగింది. బీటెక్ విద్యార్థినికి మాయమాటలు చెప్పి తోటి క్లాస్ మేట్ అత్యాచారానికి పాల్పడిన ఘటన ఇప్పుడు రాష్ట్రంలో సంచలనంగా మారింది. హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నంలో ఈ దారుణమైన ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా నార్కెట్ పల్లికి చెందిన ఉడుతల ఉదయ్ కిరణ్ ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అదే కాలేజీలో చదివే యువతితో పరిచయం పెంచుకున్నాడు ఉదయ్. అయితే యువతితో కలిసి ఈ నెల 14 రాత్రి బయట టీ తాగేందుకు కారులో దిల్ సుఖ్ నగర్ కు తీసుకెళ్లాడు. అయితే తిరిగి ఇబ్రహీంపట్నం వస్తుండగా యువతికి తెలియకుండా మద్యం కొనుగోలు చేశాడు. ఆ తర్వాత కారును ఇబ్రహీంపట్నం బీడీఎల్ లోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి యువతికి మద్యం తాగించాడు. అలా మద్యం మత్తులో ఉన్న ఆమెను తన స్నేహితుడి రూమ్ కు తీసుకెళ్లాడు ఉదయ్. అక్కడే ఆమెపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇక తెల్లారి మే 15 న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. మూడురోజుల్లో నిందితుడ్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

### చరిత్ర చూడని పతనం...

# ఆసియాలోనే అత్యంత వీక్ కరెన్సీగా రూపాయి.!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్ :** భారత ఆర్థిక వ్యవస్థకు మే 19, మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్ పెద్ద షాక్ ఇచ్చింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి రూపాయి విలువ ఏకంగా 96.53 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు, పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) లో నెలకొన్న నిరంతర భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో దేశీయ కరెన్సీ వరుసగా ఎనిమిదో ట్రేడింగ్ సెషన్‌లోనూ నష్టాలను చవిచూసింది. ఈ ఏడాది (2026) ప్రారంభం నుండి ఇప్పటివరకు రూపాయి విలువ 6 శాతానికి పైగా బలహీనపడి, ఆసియా ఖండంలోనే అత్యంత పేలవమైన ప్రదర్శన కనబరిచిన కరెన్సీగా నిలిచింది. మంగళవారం నాటి ట్రేడింగ్ ప్రారంభంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.37 వద్ద కాస్త నష్టాలతో మొదలైంది (అంతకుముందు సెషన్‌లో ఇది 96.35 వద్ద ముగిసింది). అయితే, ఇంట్రాడే ట్రేడింగ్‌లో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ ఒక దశలో 96.52 అనే రికార్డు స్థాయి కనిష్టాన్ని తాకింది. రోజంతా కేవలం 25 పైసల పరిమిత శ్రేణిలోనే ట్రేడైనప్పటికీ, చివరకు 96.53 వద్ద ముగిసి సరికొత్త రికార్డు నష్టాన్ని నమోదు చేసింది. ఈ పరిణామాలపై ప్రముఖ ఆర్థిక విశ్లేషణా సంస్థ 'ఫారెక్స్ అడ్వైజర్స్' ప్రతినిధి అమిత్ పబారి స్పందిస్తూ.. అంతర్జాతీయంగా ఇంధన వ్యయాలు పెరిగిన ప్రతిసారీ భారతదేశానికి డాలర్ డిమాండ్ ఒక అదృశ్య దిగుమతి బిల్లులా భారంగా మారుతోందని విశ్లేషించారు. ప్రపంచ దేశాల రాజకీయ ఆర్థిక సమీకరణాలు మరింత బిగుసుకుంటున్నాయని, ప్రస్తుతానికైతే అంతర్జాతీయ ప్రమాద కారకాల నుండి ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో రూపాయి విలువ డాలరుకు రూ. 97 మార్కు వైపు దూసుకెళ్లే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన హెచ్చరించారు.

**నాలుగేళ్ల తర్వాత పెరిగిన ఇంధన ధరలు.. ద్రవ్యోల్బణ సెగ**

కరెన్సీ పతనానికి తోడు దేశంలో ద్రవ్యోల్బణ (ధరల పెరుగుదల) ఆందోళనలు సామాన్యుడిని మరింత భయపెడుతున్నాయి. ప్రభుత్వం లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ. 3 పెంచిన కొద్ది రోజులకే.. కేవలం వారం రోజుల వ్యవధిలో రెండోసారి ఇంధన ధరలను పెంచుతూ షాక్ ఇచ్చింది. దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశంలో రిటైల్ ఇంధన ధరలు పెరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు (జతీబంవ ూఅశ్రీ) ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల వద్ద కదలాడుతుండటమే దేశీయంగా ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. అయితే, అంతర్జాతీయంగా ఒక చిన్న ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై తాను చేయాలనుకున్న సాధ్యమయ్యే దాడిని ప్రస్తుతానికి నిలిపివేస్తానని, పశ్చిమాసియా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి చర్చలకు అవకాశం ఇస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు రాత్రికి రాత్రే దాదాపు 2 శాతం మేర తగ్గుముఖం పట్టాయి.

**విదేశీ పెట్టుబడులు శూన్యం.. నిపుణుల హెచ్చరిక!**

రూపాయి విలువ ఇంత దారుణంగా పడిపోవడం పై ప్రపంచ బ్యాంక్ మాజీ ముఖ్య ఆర్థికవేత్త ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం ఇప్పుడు రాజకీయాల నుండి వాస్తవ ఆర్థిక విధానాల వైపు దృష్టి సారించాల్సిన అత్యవసర సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. "గత ఏడాది కాలంలోనే భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే ఏకంగా 11.2% పడిపోయింది. దీనికి కేవలం అంతర్జాతీయ యుద్ధ వాతావరణాన్ని మాత్రమే బూచిగా చూపలేం. గత 22 నెలలుగా భారతదేశంలో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దాదాపు సున్నకు సమానంగా పడిపోయాయి. ఈ లోపాన్ని తక్షణమే సరిదిద్ది, నియంత్రించకపోతే దేశంలో ద్రవ్యోల్బణం ఊహించని స్థాయికి పెరిగి ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో పడుతుంది." – ప్రపంచ బ్యాంక్ మాజీ ముఖ్య ఆర్థికవేత్త హెచ్చరిక. రూపాయి పతనం ఇలాగే కొనసాగితే దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు మరింత ప్రియమై, దేశీయంగా అన్ని రంగాలపై ఆ ప్రభావం పడే ప్రమాదం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### 25 వేల ఎకరాల అసైన్డ్ భూముల

# స్వాధీనానికి రంగం సిద్ధం చేసిన తెలంగాణా ప్రభుత్వం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, మెయిన్ డెస్క్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పారిశ్రామిక అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ ప్రాజెక్టుల అమలు కోసం సాగులో లేని అసైన్డ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములను దశలవారీగా సేకరించి, వాటిని ప్రజల అభివృద్ధికి వినియోగించనుంది.

**హైదరాబాద్ చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లాలో ఉన్న అసైన్డ్ భూములపై దృష్టి**

ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే కొంత భూమి స్వాధీనం చేసుకుని పనులు మొదలు పెట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా హైదరాబాద్ చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లాలో ఉన్న అసైన్డ్ భూములపై దృష్టి సారించారు. ఇప్పటికే సుమారు 5 వేల ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నారు. వీటిలో దాదాపు 3 వేల ఎకరాలను తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కి అప్పగించారు.

**టీఎస్ఐఐసీకి భూములు అప్పగిస్తున్న ప్రభుత్వం**

టీఎస్ఐఐసీ మొత్తం 10 వేల ఎకరాల భూమి కావాలని కోరినట్లు తెలుస్తోంది. ఎంకేపల్లి, పెద్దమంగళారం, సీతారాంపురం, దామరపల్లి, పెద్దవీడు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కొంత భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ భూములను పారిశ్రామిక పార్కులు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, రైల్వే శాఖ మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు. రాష్ట్రంలో భూమిలేని పేద రైతులకు సాగు కోసం గతంలో 1.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించారు.

**సుమారు 3 వేల ఎకరాలు అక్రమంగా విక్రయించినట్టు గుర్తింపు**

హైదరాబాద్ సమీప ప్రాంతాల్లో ఉన్న 25 వేల ఎకరాలు వ్యవసాయం కోసం ఉపయోగించకుండా ఖాళీగా ఉండటం గమనించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అసైన్డ్ భూములను అక్రమంగా విక్రయించడం చట్టపరంగా నిషేధం. 1977 ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ నిషేధ చట్టం ప్రకారం అక్రమ లావాదేవీలు జరిగితే భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఇప్పటికే సుమారు 3 వేల ఎకరాలు అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించినట్లు అధికారులు గుర్తించారు. తుక్కుగూడ, మొయినాబాద్, శంకర్‌పల్లి, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో నోటీసులు జారీ చేసి భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. భూమి అప్పగించే లబ్ధిదారులకు ప్రతి ఎకరానికి సుమారు 800 చదరపు గజాల అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వనున్నారు. ఆక్రమణదారులకు కూడా 300 చదరపు గజాల ప్లాట్లు అందించి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి వేగం పుంజుకుని, ఉపాధి అవకాశాలు పెరిగి, మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉంది.

# యాదగిరిగుట్టలో వికలాంగుల హక్కుల కోసం శిక్షణా తరగతులు....

### ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర స్థాయి పోస్టర్ ఆవిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి 31 వరకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతుల పోస్టర్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కురునెల్లి వెంకట్ మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల సాధన, వారి సంక్షేమం కోసం నాయకత్వ పటిమను పెంపొందించే లక్ష్యంతో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికలాంగుల సమస్యల పరిష్కారం, హక్కుల రక్షణ కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, కోశాధికారి కొత్త లలిత, నాయకులు పాండాల శ్రీహరి, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సుకు స్వాగతం పలికిన సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట నుండి సిద్దిపేట వరకు వయా రఘునాథపురం ద్వారా నూతన బస్సు సేవలను ప్రారంభించినందుకు మంగళవారం రోజు రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ నూతన బస్సుకు స్వాగతం పలికారు. అంతేకాకుండా సహకరించిన ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సిద్దిపేట బస్సు సౌకర్యాన్ని అందించినందుకు గ్రామంలోని వ్యాపారవేత్తలు విద్యార్థులు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ ఎర్ర మల్లేష్, వడ్లకొండ మధు, తుంగ అక్షయ్, తుంగ సతీష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం వెంకటేష్, బొద్దుల వెంకటేశం, భోగ రాజు, డీలర్ పోచయ్య, చెన్న నర్సింగరావు, బింగి పాండు, కటకం చిన్న వెంకటేశం, కలకుంట్ల కొమరయ్య, కుందనపల్లి నరసింహులు, బత్తెం పెద్దులు, బత్తిని పరుశరాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

### భారత్-బంగ్లాదేశ్ బార్డర్‌లో కాల్పుల ప్రచారం..

# వార్తలను కొట్టిపారేసిన బీఎస్ఎఫ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, సెంట్రల్ డెస్క్:** భారత్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఇరు దేశాల భద్రతా బలగాల మధ్య ఫైరింగ్ జరిగిందంటూ వస్తున్న వార్తలను భారత సరిహద్దు భద్రతా దళం కొట్టిపారేసింది. బంగ్లాదేశ్ మీడియా సంస్థలు ప్రసారం చేసిన ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఫేక్ న్యూస్ అని స్పష్టం చేసింది. ఇవాళ కాల్పులపై బంగ్లాదేశ్‌కు చెందిన 6 ప్రముఖ మీడియా సంస్థలు ఓ వార్తను ప్రచురించాయి. బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్ సిల్హెట్ బెటాలియన్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ మహ్మద్ నజ్మల్ హక్ జారీ చేసినట్లుగా చెబుతున్న ఓ ప్రెస్ రిలీజ్ ఆధారంగా ఈ వార్తలు వచ్చాయి. సోమవారం మధ్యాహ్నం సిల్హెట్ పరిధిలోని సోనార్‌హాట్ సరిహద్దు ప్రాంతంలో భారత బలగాలు మొదట కాల్పులు జరిపాయని, అందుకు కౌంటర్‌గా బీజీబీ కూడా ఎదురుకాల్పులు జరిపిందని బంగ్లాదేశ్ పత్రిక 'ది డైలీ స్టార్' సహా పలు సంస్థలు రిపోర్ట్ చేశాయి. అయితే, ఈ మొత్తం కథనాలపై బీఎస్ఎఫ్ ఉన్నతాధికారి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనవి అన్నారు. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఎలాంటి కాల్పుల ఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎప్పటిలాగే ప్రశాంతంగా ఉందన్నారు. భారత సరిహద్దుల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు బీఎస్ఎఫ్ దళాలు నిరంతరం పహారా కాస్తున్నాయని స్పష్టం చేశారు

# తప్పుడు వివరాలతో అక్రిడేషన్‌కు దరఖాస్తు చేస్తే కఠిన చర్యలు.....

### చీటింగ్ కేసులు నమోదు చేసే అవకాశం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జిల్లాలో 2026--28 సంవత్సరాలకు సంబంధించిన మీడియా అక్రిడేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరు ఇతర సంస్థలు, ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధుల కార్యాలయాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తూ జర్నలిస్టులుగా దరఖాస్తు చేసినట్లు జిల్లా పౌర సంబంధాల కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ క్రియాశీలకంగా మీడియా రంగంలో పనిచేసే జర్నలిస్టులకే అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తారని స్పష్టం చేసింది. ఇతర ఉద్యోగాలు చేస్తూ తప్పుడు వివరాలతో దరఖాస్తు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఇలాంటి వారిపై చీటింగ్ కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే వారు పనిచేస్తున్న ప్రభుత్వ లేదా ఇతర సంస్థల్లో సస్పెన్షన్ వంటి చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపింది. అక్రిడేషన్ కోసం తప్పుడు వివరాలతో దరఖాస్తు చేసిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించింది. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు చేపడతామని పీఆర్‌వో కార్యాలయం హెచ్చరించింది.

# పాలను ఇలా తాగితే ఆరోగ్యానికి డబుల్ బెనిఫిట్స్

ఇంటర్నెట్ డెస్క్: పాలలో కాల్షియం, ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో దానిని సంపూర్ణ ఆహారంగా భావిస్తారు. అయితే పాలను ఉదయం తాగాలా? రాత్రి తాగాలా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. దీనికి సమాధానం వ్యక్తి ఆరోగ్యం, అవసరాలపై ఆధారపడి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం పాలను కూర్చొని కాకుండా నిలబడి తాగడం మంచిదని చెబుతారు. ఇలా తాగడం వల్ల పాలు శరీరంలో సులభంగా జీర్ణమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గోరువెచ్చని పాలను నిలబడి తాగితే జీర్ణవ్యవస్థపై మంచి ప్రభావం పడుతుంది. అలాగే ఆయుర్వేదంలో చెప్పే వాత, పిత్త దోషాలను సమతుల్యం చేయడంలో పాలు సహాయపడతాయని భావిస్తారు. గోరువెచ్చని పాలు శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, కండరాలు, కీళ్లకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీంతో కీళ్ల నొప్పులు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

**ఉదయం పాలు తాగితే ప్రయోజనాలు:**

ఉదయం పాలు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లలు, యువకులు, వ్యాయామం చేసే వారికి ఇది మంచిది.

**ప్రయోజనాలు:**

శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది
కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది
బరువు పెరగాలనుకునే వారికి ఉపయోగకరం
పిల్లల ఎదుగుదలకు మేలు చేస్తుంది
అయితే కొందరికి ఉదయం పాలుతాగితే కడుపు బరువుగా అనిపించడం, గ్యాస్ సమస్య రావచ్చు.

**రాత్రి పాలు తాగితే ప్రయోజనాలు:**

ఆయుర్వేదం, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రాత్రి గోరువెచ్చని పాలు తాగడం ఆరోగ్యానికి మరింత మంచిదిగా భావిస్తారు.

**ప్రయోజనాలు:**

మంచి నిద్రకు సహాయపడుతుంది
అలసటను తగ్గిస్తుంది
ఎముకలను బలంగా ఉంచుతుంది
జీర్ణక్రియ మెరుగుపడుతుంది
ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుంది
నిద్రపోయే ముందు 30 నుంచి 60 నిమిషాల ముందు గోరువెచ్చని పాలు తాగితే మరింత ప్రయోజనం ఉంటుంది.

**ఎప్పుడు తాగితే మంచిది?**

పిల్లలు, క్రీడాకారులు, బరువు పెరగాలనుకునేవారు ఉదయం తాగవచ్చు.
మంచి నిద్ర, జీర్ణక్రియ, ఆరోగ్యం కోసం రాత్రి పాలు తాగడం మంచిది.

**గుర్తుంచుకోవాల్సిన విషయాలు:**

పాలను గోరువెచ్చగా తాగడం ఉత్తమం
భోజనం చేసిన వెంటనే పాలు తాగకండి
లాక్టోస్ అసహనం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి
ఎక్కువగా పాలు తాగడం మంచిది కాదు.



విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

# వీబీజీరామ్‌జీ చట్టంతో కూలీలకు నష్టం......

**ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తున్నారు**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలు మంగళవారం రామన్నపేటలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఒళ్ళు యాదగిరి జెండా ఆవిష్కరణ చేసి మహాసభలను ప్రారంభించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టానికి సరిపడా నిధులు కేటాయించకుండా పని దినాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. కేంద్రం తీసుకురానున్న వీబీజీరామ్‌జీ చట్టం అమల్లోకి వస్తే ఉపాధి కూలీల హక్కులు మరింత క్షీణించే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్ల పెత్తనం, యంత్రాల వినియోగం పెరిగి గ్రామీణ నిరుద్యోగం అధికమయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంఘీభావంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడి సౌహార్ద సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులు మేడి ముకుంద, కందుల హనుమంతు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివ కుమార్, ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజలవైపు నిలబడి పోరాడటమే

## సుందరయ్య కి నిజమైన నివాళి....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 19, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మంగళవారం రోజున దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సిబ్బందికి పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మహిళా సంఘం జిల్లా నాయకులు మోరిగాడి స్వరూప మాట్లాడుతూ.... పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమైన జీవితమని ఆయన బ్రతికినంత కాలం విప్లవ పంథాలో నడవడమే కాకుండా ఉద్యమాన్ని తన ఇంటి నుండి ప్రారంభించి కూలీల జీతాలు పెంచాలని తన తల్లి కి వ్యతిరేకంగా నినదించి కార్మికుల ఐక్యం చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి అని ఆయన ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ తన పేరు నుండి కులాన్ని వేరు చేసి సుందరయ్యగా మార్చుకున్నారని ఈ దేశం ముందుకు పోవాలంటే కార్మికులు కర్షకులు ఐక్యంగా ముందుకు నడిచి పోరాటాలు నిర్మించినప్పుడే సమాజంలో బలమైనటువంటి పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్మాణం అవుతుందని తద్వారా ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన ఎంతో ప్రగాఢంగా నమ్మారు నేటి తరంలో ఏదైనా పదవి రాగానే కోట్ల రూపాయలు సంపాదించాలి పది తరాలు తినాలి ఎంతో దర్పం ప్రదర్శించే కాలంలో కూడా తను పార్లమెంటుకు ఎన్నికైనప్పటికీ సైకిల్ పైన పార్లమెంటుకు వెళ్లి వారు ఎంతటి నిరాడంబరులో నిరూపించుకున్నారు పదవులు తమ కోసం తమ కుటుంబాల కోసం కాదని ప్రజలు ఇచ్చిన పదవుల ద్వారా పదవులకు సేవ చేయాలని ఆయన మనసారా అమలు చేసి నీటి తరానికి ఆదర్శంగా నిలిచారు తెలంగాణ సాయుధ పోవడానికి నాయకత్వం వహించి లక్షలాది మూకరాల భూమి పంచే విధంగా



పోరాటాలు చేశారని ఈ ప్రాంతాన్ని నైజాం మూకల నుండి రక్షించడమే కాకుండా భవిష్యత్తులో ఉద్యోగమైన తెలంగాణ కోసం తెలంగాణ సమగ్ర నీటిపారుదల విధానం అనే పుస్తకాన్ని రచించి ఈ ప్రాంతం జలవనులపై ఆయనకున్న అవగాహనను నిరూపించుకొని నీటిపారుదల శాఖలో నేటికీ వారి సూచనలు అనేక మంది అమలు చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్, మోరిగాడి అజయ్, కాసుల నరేష్, మహిళా సంఘం నాయకురాలు మొరిగాడి భాగ్యలక్ష్మి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ ఇర్ఫానా, డివైఎఫ్ఐ నాయకులు వడ్డేమాన్ విప్లవ్, యాసారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేక్‌ల మీద వాడే క్రీమ్ డెయిరీనా, నాన్-డెయిరీనా అని తెలుసుకోవడం ఎలా.. ఇలా చేస్తే చాలు..

పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టంగా తినే వాటిల్లో కేక్ ఒకటి. ప్రతి శుభకార్యంలో ఇప్పుడు కేక్ కట్టింగ్ తప్పనిసరైందని చెప్పవచ్చు. అయితే కేక్‌పై ఉండే క్రీమ్ నిజమైన డెయిరీ క్రీమా, లేక నాన్-డెయిరీ క్రీమా అనే సందేహం చాలా మందికి వస్తుంటుంది. బయటకు చూస్తే రెండూ ఒకేలా కనిపించినా, రుచి, టెక్స్చర్, తయారీ విధానం పరంగా ఇవి పూర్తిగా భిన్నమని ఫుడ్ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ బేకరీల్లో ఎక్కువగా ఉపయోగించే నాన్-డెయిరీ క్రీమ్ గురించి తెలుసుకోవడం వినియోగదారులకు ఉపయోగకరమని సూచిస్తున్నారు. సాధారణంగా విప్డ్ డెయిరీ క్రీమ్ ఆవు పాలతో తయారవుతుంది. ఇందులో కనీసం 30 శాతం వరకు పాల కొవ్వు ఉంటుంది. ఈ ఫ్యాట్ కారణంగానే క్రీమ్‌కు మృదువైన టెక్స్చర్, క్రీమీ ఫీలింగ్ వస్తాయి. విప్ చేసినప్పుడు గాలిని పట్టుకుని లైట్‌గా, ఫ్లఫీగా మారుతుంది. బ్రాండెడ్ బేకరీల్లో కనిపించే సాఫ్ట్ క్రీమ్ కేక్‌లలో సాధారణంగా ఇలాంటి డెయిరీ క్రీమ్ ఉపయోగిస్తారు.

**తేడా ఏమిటి..**

మరోవైపు నాన్-డెయిరీ క్రీమ్ పూర్తిగా వేరే ఉత్పత్తి. ఇది సాధారణంగా నీరు, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఆయిల్, కార్న్ సిరప్, స్టెబిలైజర్స్, ఎమల్సిఫైయర్స్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇది డెయిరీ క్రీమ్‌లా కనిపించేందుకు ప్రత్యేకంగా తయారు చేస్తారు. అయితే ఇది సహజ పాల ఉత్పత్తి కాదని నిపుణులు వివరిస్తున్నారు. దేశంలో ఎక్కువ బేకరీలు నాన్-డెయిరీ క్రీమ్‌ను ఉపయోగించడానికి ప్రధాన కారణం వాతావరణమే. అధిక ఉష్ణోగ్రతల్లో డెయిరీ క్రీమ్ త్వరగా కరుగుతుంది. కానీ నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువసేపు ఆకారాన్ని నిలుపుకుంటుంది. కేక్ డెకరేషన్స్, డిజైన్స్ కూడా స్పష్టంగా కనిపిస్తాయి. డెలివరీ సమయంలో కూడా ఇది సులభంగా చెడిపోదు. కేక్‌పై ఉన్న క్రీమ్ ఏ రకమో కొన్ని లక్షణాల ద్వారా గుర్తించవచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ సాధారణంగా తేలికగా, మైల్డ్ స్వీట్‌గా ఉంటుంది. నోట్లో వేసుకున్న వెంటనే కరిగిపోతూ పాల రుచిని ఇస్తుంది. తిన్న తర్వాత ఆయిలీ ఫీలింగ్ ఉండదు. అదే నాన్-డెయిరీ క్రీమ్ అయితే ఎక్కువ తీపిగా ఉండటంతోపాటు కొంచెం ఆర్టిఫిషియల్ రుచి వస్తుంది. కొందరికి ఇది మైనం లాంటి లేదా ఆయిలీ ఫీలింగ్ ఇస్తుంది. తిన్న తర్వాత నాలుకపై కొద్దిసేపు కొవ్వు పొర ఉన్నట్టుగా అనిపిస్తుంది.




**రూపాన్ని చూసి చెప్పవచ్చు..**

క్రీమ్ రూపాన్ని చూసి కూడా కొంతవరకు అంచనా వేయొచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ కొంచెం మ్యాట్ ఫినిష్‌లో కనిపిస్తుంది. పైపింగ్ డిజైన్లు సాఫ్ట్‌గా ఉంటాయి. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం ఎక్కువ గ్లోసీగా, ప్లాస్టిక్ లుక్‌తో కనిపిస్తుంది. కేక్‌పై డిజైన్లు కూడా చాలా షార్ప్‌గా, గట్టిగా కనిపిస్తాయి. చేతికి తగిలినప్పుడు కూడా తేడా తెలుస్తుంది. డెయిరీ క్రీమ్ శరీర వేడితో త్వరగా కరుగుతుంది. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం కొంత గట్టిగా, మైనంలా ఉండి త్వరగా కరగదు. ప్యాకేజ్డ్ కేక్‌లలో అయితే ఇన్‌గ్రిడియెంట్స్ లిస్ట్ చూసి తెలుసుకోవచ్చు. క్రీమ్, డెయిరీ క్రీమ్ వంటి పదాలు ఉంటే అది పాల ఆధారిత క్రీమ్ అయ్యే అవకాశం ఉంది. వెజిటబుల్ ఫ్యాట్, నాన్-డెయిరీ టాపింగ్, పామ్ ఆయిల్, స్టెబిలైజర్స్ వంటి పదాలు ఉంటే అది నాన్-డెయిరీ క్రీమ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఏదీ పూర్తిగా చెడు కాదు అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డెయిరీ క్రీమ్ సహజమైన రుచి ఇస్తే, నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువ స్థిరత్వం కలిగి ఉంటుంది. ముఖ్యంగా లాక్టోజ్ అసహనం ఉన్నవారికి లేదా వెగన్ ఆహారం తీసుకునేవారికి నాన్-డెయిరీ క్రీమ్ ఉపయోగకరంగా ఉంటుంది. కేక్ కొనేటప్పుడు ఫ్రెష్ క్రీమ్ అంటే నిజంగా ఏ క్రీమ్ వాడుతున్నారో బేకరీని నేరుగా అడగడం మంచిది. రుచి, టెక్స్చర్, రూపం, లేబుల్ వంటి విషయాలను గమనిస్తే డెయిరీ, నాన్-డెయిరీ క్రీమ్‌ల మధ్య తేడాను సులభంగా గుర్తించవచ్చు.




## ప్రతిసారి మగాడిదే తప్పని చెప్పలేం

తమిళ చిత్ర పరిశ్రమలో (కోలీవుడ్) నటుడు జయం రవి విడాకుల వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారడమే కాకుండా, పరిశ్రమలోని ప్రముఖులు ఆయనకు అనుకూలంగా, వ్యతిరేకంగా చీలిపోయే పరిస్థితిని తెచ్చింది. విడాకులు మంజూరయ్యే వరకు తాను సినిమాల్లో నటించనని, తన చిత్రాలను విడుదల చేయనివ్వనని జయం రవి ప్రకటించడం, పెళ్లయిన నాటి నుంచి తాను నరకం అనుభవించానని మీడియా ముందు కన్నీరు పెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.దీనికి తోడు, జయం రవితో లింక్ చేస్తూ ప్రచారంలోకి వచ్చిన గాయని కెనీషా.. నాటకీయంగా ఆయనతో తన అనుబంధానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ప్రకటించింది. మరోవైపు జయం రవి భార్య ఆర్తి 'నిద్రపోతున్న సింహాన్ని లేపవద్దు' అంటూ హెచ్చరించడం, ఆమెకు సీనియర్ నటి ఖుష్బూ మద్దతుగా నిలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో ఒకప్పటి కథానాయిక మీరా చోప్రా జయం రవికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియా వేదికగా రంగంలోకి దిగడం ఆసక్తికరంగా మారింది. జయం రవితో సౌత్ సినిమాల్లో నటించే సమయం నుంచి తనకు మంచి పరిచయం ఉందని మీరా చోప్రా గుర్తుచేసుకున్నారు. జయం రవి విడాకుల వార్తలపై స్పందిస్తూ.. "ప్రతిసారి తప్పు మగవాడిదే అని చెప్పలేం. మహిళల పక్షాన ఉన్న చట్టాలను కొందరు దుర్వినియోగం చేస్తున్న సందర్భాలను కూడా నేను చూశాను. కాబట్టి పురుషుడి వైపు ఉన్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాకు తెలిసినంత వరకు జయం రవి చాలా మంచి వ్యక్తి. ఆయన విషయంలో నిజం గెలుస్తుందని, న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాను" అని ఎక్స్ వేదికగా జయం రవికి పూర్తి మద్దతు ప్రకటించారు.మీరా చోప్రా సినీ నేపథ్యం: దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.జె. సూర్య దర్శకత్వంలో వచ్చిన 'అన్బే ఆరుయిరే' చిత్రంతో మీరా చోప్రా కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తెలుగులో 'బంగారం', 'వాన' వంటి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. గతంలో ఒక సినిమా దర్శక, నిర్మాతలపై ఆమె చేసిన పోరాటం అప్పట్లో మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ఆ తర్వాత దక్షిణాది చిత్రాలకు దూరమై బాలీవుడ్ (హిందీ) వైపు దృష్టి సారించిన ఆమె, ఇటీవల విడుదలైన సైలెంట్ మూవీ 'గాంధీ టాక్స్'కు నిర్మాణ భాగస్వామిగా కూడా వ్యవహరించారు.



## రామ్ చరణ్ తో తన జోడీని చిరంజీవి-శ్రీదేవి కాంబోతో పోల్చిన జాన్వీ కపూర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్న నటి జాన్వీ కపూర్, ముంబైలో సోమవారం జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చరణ్‌తో తన జోడీపై ప్రేక్షకులు పెట్టుకున్న అంచనాల గురించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్వీ కపూర్ మాట్లాడుతూ, "మా ఇద్దరి మధ్య ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉందని నేను అర్థం చేసుకోగలను. గతంలో చిరంజీవి గారు, మా అమ్మ శ్రీదేవి ఆన్ స్క్రీన్ జోడీని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు మమ్మల్ని వెండితెరపై చూడాలని వారు ఆసక్తిగా ఉన్నారు. ఇంత ప్రత్యేకమైన చిత్రంలో అతడితో కలిసి పనిచేయడం ఒక అద్భుతంలా అనిపించింది. అతడు నిజంగా అత్యుత్తమ వ్యక్తి" అని తెలిపారు.చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానాపై కూడా జాన్వీ ప్రశంసలు కురిపించారు. "మేము రెండేళ్లుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాం. బుచ్చి గారు చూడటానికి చాలా అమాయకంగా కనిపిస్తారు, కానీ నిజానికి ఆయన అలా కాదు. ఇండియాలోనే ఆయన రౌడీయెస్ట్ డైరెక్టర్. నిజాయతీగా చెప్పాలంటే ఆయన నన్ను ఎన్నో విధాలుగా మార్చారు. నాకు బెస్ట్ ఫ్రెండ్ అయ్యారు. రోజులో ఒక్కసారైనా ఆయనకు ఫోన్ చేసి మాట్లాడాల్సిందే" అని ఆమె వివరించారు.ఈ చిత్రంలో దివ్యేందు, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'పెద్ది' చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## సినిమా అనేది ఉద్యోగం కాదు.. ఒక లైఫ్ స్టైల్: రానా

టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానా ఒకవైపు వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ, మరోవైపు నిర్మాతగా కూడా క్రేజీ ప్రాజెక్ట్‌లను పట్టాలెక్కిస్తూ చిత్ర పరిశ్రమలో తన ప్రత్యేక ముద్రను చాటుకుంటున్నారు. ఇటీవల 'కాంత' అనే డిఫరెంట్ కంటెంట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రానా, నటుడిగా మంచి మార్కులు కొట్టేసినా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయారు.మరోవైపు, చలనచిత్ర పరిశ్రమ పనితీరు, షూటింగ్స్ సమయంలో పడే కష్టం గురించి రానా చేసిన ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "సినిమా అనేది కేవలం ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చే ఉద్యోగం లాంటిది కాదు, అది ఒక లైఫ్‌స్టైల్. ఆ జీవనశైలిలో మీరు కొనసాగాలా వద్దా అనేది పూర్తిగా మీ ఇష్టంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ప్రతి సినిమా కూడా మేకర్స్ నుంచి, నటీనటుల నుంచి ఇంకేదో ఒక కొత్త విషయాన్ని ఆశిస్తూనే ఉంటుంది. కేవలం ఎనిమిది గంటలు డ్యూటీ చేస్తే ఒక అత్యుత్తమమైన సన్నివేశం వచ్చేస్తుందని అనుకోవడానికి ఇదేమీ వస్తువులను తయారుచేసే ఫ్యాక్టరీ కాదు" అని రానా స్పష్టం చేశారు.సినిమా మేకింగ్ వెనుక ఉండే అంకితభావాన్ని వివరిస్తూ.. "కొన్నిసార్లు మనం సెట్స్‌పై వరుసగా 15 గంటల పాటు ఎంతో కష్టపడి షూటింగ్ చేసినా కూడా, ఆశించిన స్థాయిలో ఒక్క మంచి సీన్ కూడా రాకపోవచ్చు. సినిమా అనేది పూర్తిగా మనం చేసే ప్రాజెక్ట్‌ను బట్టి, అందులోని సిచ్యుయేషన్లను బట్టి మారుతూ ఉంటుంది" అని రానా చెప్పుకొచ్చారు. కేవలం గంటల లెక్కన కాకుండా, క్రియేటివిటీ కోసం ఎంతటి శ్రమనైనా ఓర్చుడమే సినిమా రంగం ప్రత్యేకత అని ఆయన విశ్లేషించారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.